# కల్వరాల గ్రామంలో పర్యటించిన మంత్రి జూపల్లి

**వీపనగండ్ల జూన్ 21 నవభూమి** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాదయాత్ర చేశారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ,,, అనాడు బ్రిటిష్ పాలనలో వివక్షకు, ఆరాచకాలకు వ్యతిరేకంగా గాంధీ ఎన్నో పోరాటాలు చేశారని, అనేక మంది స్వాతంత్య సమరయోధులను ఏకం చేసి స్వతంత్ర పోరాటాన్ని ముందుకుతీసుకెళ్లారని అన్నారు. కూడు, గూడు, గుడ్డ ప్రతీ ఒక్కరికి అందించాలనేది గాంధీ ఆలోచన అని, ఆయన ఆశయ సాధనకు ఇందిరా గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు.రాజ్యాంగ రచన కోసం అంబేద్కర్ రేయింబవళ్లు శ్రమించారని, అంటరానితనాన్ని నిషేధించి.. ఊరూరా నిలువెత్తు విగ్రహమై నిలిచారని పేర్కొన్నారు. భారతదేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు.మహాత్మగాంధీ, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని వెల్లడించారు.భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, కాంగ్రెస్ నాయకులు వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, ఎండి అఖిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్నేని ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

### కోదాడలో అంబరాన్ని అంటిన సంబరాలు

### రోగులకు పండ్లు పంపిణీలు



**కోదాడ జూన్ 21(నవభూమి ప్రతినిది)** అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, విద్యాసాగర్, నల్లజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి, బాగ్దాద్,యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ,నెమ్మది దేవమని,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### ఘనంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

### మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి





**కోదాడ జూన్ 20(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వర ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు గణపవరం గ్రామంలో నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి రెండు రహదారులు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమయ్యాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీటీసీలు క్లీన్ స్వీప్ చేసి ఎంపీపీని కైవసం చేసుకుంటామని దిమా వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లతోనే కోదాడ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాలలో కోట్ల రూపాయల తోటి రహదారులను ఏర్పాటు చేశారని తెలిపారు. ముందుగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్తులకు నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లెల రాణి, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, శేషు,అమర్నేని వెంకటేశ్వరావు,లక్కి వెంకటయ్య,అంబేద్కర్, బెంజమిన్, నారపు రెడ్డి, సుమన్ రెడ్డి, శరభయ్య, బాబ్జీ,గ్రామాశాక నాగ ప్రసాద్,లతీఫ్,బండి చిన కోటయ్య,యూత్ అధ్యక్షులు వెంకటనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్గిల్ వీరుడు గోపయ్య దేశం కోసం చేసే సేవలు మరువలేనివి

**కోదాడ జూన్20(నవభూమి ప్రతినిధి)** కార్గిల్ వీరుడు నాయక్ గోపయ్య దేశం కోసం చేసిన సేవలు మరువలేని అని ఆర్మీ ఆఫీసర్లు అవల్దార్ రమేష్ రెడ్డి, అవల్దార్ కింగ్ ఆల్ లక్ష్మణ్, సుబేదార్ పనాంజి, అహల్దార్ సయ్యాజి లు అన్నారు.ఐ వి ఓ సూర్యపేట జిల్లా ఆధ్వర్యంలో కోదాడలో నాయక్ గోపయ్య 1999 కార్గిల్ యుద్ధ వీరుడు భారత ప్రభుత్వం తరఫున వీరమరణం పొందిన నాయక్ గోపయ్యకు ఢిల్లీ ఆర్మీ హెడ్ నుంచి అవార్డునుగోపయ్య భార్య వీరనారి శారదకు శుక్రవారం అందించారు. గూండా మధుసూదన రావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ ప్రెసిడెంట్ పైడిమర్రి సత్యబాబు, ఎంఈఓ సలీం షరీఫ్, మెటల్స్ వై ఉపేందర్ రావ్, కే వెంకన్న, జే వెంకన్న, ఐ వి ఓ యూత్ కమిటీ సెక్రటరీ నవీన్ గోవింద్, జగనీ ప్రసాద్, రహీం, భరత్, కే నవీన్ తదితరులు పాల్గొన్నారు.





### చట్టవిరుద్ధ బాల్యవివాహాలకు

# బాలలే అడ్డుకట్ట వేయాలి

◆ **ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత**





**మిర్యాలగూడ నవభూమి జూన్ 20:-** బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని బాల్య వివాహాలకు బాలికలే అడ్డుకట్ట వేయాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబీవీ)లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల సాధికారితపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మమత మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత గురించి, ఋతుక్రమ సమస్యల గురించి బాల్యవివాహాల నివారణ అంశాలపైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు,అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని, ఆ విధంగా కాకుండా సరయిన వయస్సు రాకముందు వివాహం చేసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లలు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని అవగాహన కల్పించి, సమాజంలో సమస్యల గురించి వివరించి వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని వివరించారు. బాలికలకు సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించారు పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, బాలికలు ఎదుర్కొనే ఋతుక్రమ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. బాలికలు శ్రద్ధగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొంది, లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అవగాహన కల్పించారు. ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఐసిపిఎస్ నుండి వెంకన్న మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నంబర్ 1098 గురించి, పిల్లలపైన లైంగిక నేరాల నుండి రక్షణ (పోస్కో)చట్టం గురించి, మాదక ద్రవ్యాల నివారణపైన అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.రాధిక కెజిబివి ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, కె.నాగమణి, ఆర్.పద్మ, అరుణ, మహేశ్వరి, దుర్గ, శోభారాణి, విజయ నిర్మల, మిర్యాలగూడ జడ్పి బాలికల ఉన్నత పాఠశాల టీచర్ స్రవంతి ఎఎన్ఎం కె.భవాని,ఆశా వర్కర్స్-వెంకటరమణ, రుక్మిణి, అరుణ,బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత అవంతిపురం అంగన్వాడీ టీచర్ అంజలి బాలికలు పాల్గొన్నారు.

### అనునిత్యం ప్రజల సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా

# అహర్నిశలు పనిచేస్తున్న అపర భగీరథుడు





**పాలకవీడు,జూన్ 20 నవభూమి ప్రతినిధి:**నేడు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గా లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు కెప్టెన్ శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుక పురస్కరించుకొని శుక్రవారం రోజున మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ ల ఆధ్వర్యంలో జాన్ పహాడ్ దర్గా లో ప్రత్యేక పూజలు నిర్వహించిభారీ కేక్ కటింగ్,చేసి పేదలకు స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టరులి ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ హుజూర్నగర్, కోదాడ నియోజక వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిన ఆశాజ్యోతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి పేదవాడికి గృహం ఉండాలని ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇచ్చిన మహనీయుడు, బీడు భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు, ప్రజలే తన కుటుంబంగా ప్రజల కోసమే తన జీవితమంటూ, రాజకీయ ప్రయాణం సాగిస్తున్న మృదుస్వభావి, ప్రస్తుత రాజకీయాల్లో విలక్షణమైన వ్యక్తిత్వం కలిగినటువంటి నీతి,నిజాయితీలకు మారుపేరు ఐన తెలంగాణ మాజీ పి.సి.సి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ ,పౌర సరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు. తెలుపుతున్నామని,వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు, ఈ కార్యక్రమంలో,వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు మహిళా కాంగ్రెస్ జ్యోతి, మాజీ ఎంపిటిసి నీమా నాయక్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుబ్బుగౌడ్ మాజీ సర్పంచ్ లు దేవి కృష్ణనాయక్, దానయ్య ,ఎస్టీ సెల్ నాగరాజు,కేలావత్ మధు నాయక్, ఎస్సీ సెల్ సైదులు యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్, శేషు, మైనారిటీ నాయకులు కాసిం, షరీఫ్, అల్లావుద్దీన్, బుల్లబ్బాయి, మరియు కూరపాటి శ్రీనివాసరావు, కూరపాటి కోటయ్య శోభన్, రాము, దావీదు,కోట్య, రమేష్, ,ఉమా,రాణి, మండల కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు

### అంబేద్కర్, గాంధీ ఆశయాలను

# ప్రజలకు వివరించిన రాష్ట్ర మంత్రి జూపల్లి

◆ **నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**







**వీపనగండ్ల,జూన్ 21 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు జై బాపు, జై భీమ్, జై సావిదాన్ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో అవమానాలకు గురై అంటరానితనాన్ని సమూలంగా రూపుమాపడానికి ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను, బానిస బతుకుల నుండి బ్రిటిష్ వాళ్ళని ఎదిరించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ ఆశయాల బాటలో నడుద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు ఆధ్వర్యంలో వీపనగండ్ల గ్రామ యువకులు మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి గ్రామంలో క్రీడలు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం లేదని కోరగా స్పందించిన మంత్రి వెంటనే గ్రామంలోని తన సొంత భూమిని క్రీడా ప్రాంగణంగా మార్చుకోండి అని తెలిపారు.తెలంగాణ క్రీడా చైర్మన్ శివసేన రెడ్డి తో మాట్లాడి గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో క్రీడా ప్రాంగణాన్ని వెంటనే అభివృద్ధి చేపిస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని గట్టు పైన ఉన్న పొలాలకు రైతుబంధు పడడం లేదని కాంగ్రెస్ నాయకులు కోరగా స్పందించిన మంత్రి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి 50 లక్షల రూపాయలతో నిర్మించడానికి భూమి పూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి మొదటి విడతగా 20 లక్షల రూపాయలు ఈజీఎస్ నిధులు,30 లక్షల రూపాయలు మంత్రి నిధులతో నిర్మిస్తామని అన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను పక్కాగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, యువ కాంగ్రెస్ అధ్యక్షుడు పాము రాజశేఖర్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లారం సుదర్శన్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎస్.రవీందర్ రెడ్డి, బసవరాజు గౌడ్, ఎత్తం కృష్ణయ్య, వైయస్ వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భరత్ రెడ్డి, గోపి, కావలి మహేష్, శివ,యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుపుల నరసింహ, మండల ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాభ్యాసంలో దిట్ట లాయర్ రంగారావు

### నేడు యోగాదినం సందర్భంగా ప్రత్యేకం



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 20:-** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన న్యాయవాది తడకమళ్ళ రామ్ రంగారావు నలభయ్యేళ్లుగా యోగాభ్యాసం చేస్తూ ఆదర్శంగా నిలిచారు. సర్వంగాసనం, భుజంగాసనం, మయూరాసనం, పవనముక్తాసనం, సర్పాసనం, శీర్షాసనం, హలాసనం, సుఖాసనంలో తనదైన శైలిలో నైపుణ్యం సాధించారు. అన్నింటా నైపుణ్యం సాధిస్తూ, జలయోగాన్యాసంలో దిట్ట. నీటిలో ఈత కొడుతూ యోగా విన్యాసాలు చేయడం ఆయన ప్రతిభాపాటవాలకు నిదర్శనం. మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి యోగాసనాల కంటే మించిన దివ్య ఔషదం ఏది లేదని రంగారావు అన్నారు. శారీరక, మానసిక వత్తిడుల నుండి విముక్తి పొందాలంటే యోగాభ్యాసం అనివార్యమని, ప్రతి ఒక్కరూ యోగాభ్యసించాలని కోరారు.

## పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

### సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి



**మిర్యాలగూడ నవభూమి జూన్ 20:-** పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలం 9వ మండల మహాసభ అధ్యక్ష వర్గంగా జమ్మలకోటయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సుదీర్ఘ చరిత్ర ఉన్న సిపిఐ ఆర్థిక సమానత్వం, సమ సమాజ స్థాపన కోసం సిపిఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తూ సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. వన్దేళ్లలో సిపిఐ చేసిన త్యాగాలు ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్యవంతం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకతపై ప్రజలను సమీకరణ చేసి పోరాటాలు చేస్తామన్నారు. దేశంలో అసమానతలు పోవాలంటే దోపిడి పోవాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. దేశంలో పేదవాళ్లకు 10 లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కట్ట బెట్టేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని భూభారతిలో గిరిజనులు పెట్టుకున్న దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి తాతల తండ్రులను దగ్గర నుండి భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారికి బేషరతుగా పట్టాలివ్వాలన్నారు. స్థానిక ఫ్యాక్టరీలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో భూమి కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారమివ్వాలని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు మహాసభలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్ మిర్యాలగూడ, వేములపల్లి మండలాల కార్యదర్శులు అంజన్న పెళ్లి రామలింగం, జిల్లా యాదగిరి, దామరచర్ల మండల సహాయ కార్యదర్శి డి.శాంతి పోలేపల్లి ఉదయ్. కల్లెపెల్లి అమ్మ పాఠశాల చైర్మన్ బుజ్జి లింగనాయక్ మహిళా సమాఖ్య పినాయకులు పోలిపల్లి మమత, లక్ష్మయ్య, రవి, అన్నపూర్ణ, నిర్మల, వెంకటయ్య పాల్గొన్నారు

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**పెన్‌పహాడ్ ప్రతినిధి, జూన్ 20(నవభూమి)** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు. మండల కేంద్రానికి చెందిన ఒగ్గు ఎల్లయ్య ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారిని వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రవి, వీరయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల ముగ్గుల నిర్మాణం. లబ్ధిదారులకు ప్రెసిడెంట్ అందజేత

**చేగుంట జూన్ 20 ( నవభూమి)** చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ముగ్గులు పోయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కర్రె స్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరం గత ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడం జరిగింది, అందుకుగాను ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజల వద్దకే వెళుతుంది, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ, మెంబర్స్ మాట్లాడుతూ, మా గ్రామానికి 15 ఇల్లు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి మెదక్ జిల్లా నూతన మంత్రివర్యులు వివేక్ కు మరియు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ ఆత్మీయుడు అన్న సిహెచ్ శ్రీనివాస్ రెడ్డికి మరియు చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల్ కమిటీకి, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు, పోలంపల్లి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో, ఇందిరమ్మ ఇళ్ల మండల ఏఈ, ఎండి మహమ్మద్ రియాజ్, గ్రామ కార్యదర్శి స్రవంతి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ, మెంబర్స్, శ్రీనివాస్ స్వామి, నర్సింలు, రాజేశ్వరి, సౌందర్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశం, నరేష్, కే స్వామి, సురేష్, జె స్వామి, స్వామి, యాదగిరి,లక్ష్మణ్,అంజి, నర్సింలు, వెంకట్, దుర్గయ్య, శేఖర్, నర్సింలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబలకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ, పాల్గొన్నారు,

## అంగన్వాడిలో జన్మదినం... 15 పలకలు ప్రదానం



**మిర్యాలగూడ నవభూమి జూన్ 20:-** మిర్యాలగూడ పట్టణంలోని సుభాష్ నగర్ రెండో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం దైద కిరణ్ కవితల కుమారుడైన నిక్షిత్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చిన్నమ్మ ఆయా మంగమ్మ తల్లులు కృష్ణవేణి భవాని రజిత అనూష, దైద రవి, నాగమణి దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బాబు తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రానికి 15 పలకలు అందజేశారు.

## భూ భారతి 2025 చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

### భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### పాలకవీడు మండల తహసీల్దార్ కమలాకర్



**పాలకవీడు,జూన్ 20 నవభూమి ప్రతినిధి:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులో భాగంగా ఈరోజు గుడుగుంట్లపాలెం (103) మరియు మొత్తం 14 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అట్టి గ్రామాలలో మొత్తం1481 దరఖాస్తులు వచ్చినాయి.రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఇచ్చిన గైడ్ లైన్స్ పట్టి పరిష్కరించబదుతుంది.

## కాట్రపల్లి ఆసరా ఖాన స్లాబ్ పనులను ప్రారంభించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి జూన్ 20 (నవభూమి)** రాయపర్తి మండలం కాట్రపల్లి' గ్రామంలోఇటీవల ముస్లిం సోదరులు, గ్రామస్తులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆసరా ఖాన స్లాబ్ పనులను ఈ రోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన..ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, సాయి గౌడ్ పార్టీ ముఖ్య నాయకులు ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, జాటోత్ అనిల్,స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్,పార్టీ ముఖ్య నాయకులు ఎండీ నాసర్, బూడిద శ్రీధర్, ఎండి సైదులు ముస్లిం కులస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణంలోని స్థానిక ఆర్ కె4 గడ్డ నివాసిఅయినా గోగర్ల భీమయ్య ఆటో డ్రైవర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.శుక్రవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 10000 రూ అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య,అధ్యక్షులు ఎనగంటి సంపత్, ఉపాధ్యక్షులు పాక అంజయ్య,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




### 17 కోట్ల హెచ్ఎండి నిధులతో పోచంపల్లి మండల


# అభివృద్ధి పనుల శంకుస్థాపన

◆ ప్రజా పాలన, ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ◆ ఇందిరానగర్లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

◆ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ◆ బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 20** శుక్రవారం ప్రజాపాలన, ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణ మండల వ్యాప్తంగా 17 కోట్ల హెచ్ఎండి నిధుల తో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి మంజూరైన 7.90 కోట్ల రూపాయలతో హస్తినాపురం, ఇందిరానగర్, పదో వార్డ్ 9వ వార్డు 13వ వార్డుతో పాటు ఆరవార్డులో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతర మండలానికి మంజూరైన 9.10 కోట్ల నిధులతో ఇంద్రియాల, శివ రెడ్డి గూడెం పెద్ద రావులపల్లి కాపురాయిపల్లి ,జూలూరు గ్రామాలలో సిసి రోడ్డు అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పదేళ్ల బి ఆర్ ఎస్ పాలన తెలంగాణ పూర్తిగా అప్పులమయం చేసి కేసీఆర్ కుటుంబం మాత్రం అభివృద్ధి పరుచుకున్నారని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకుంటూ ప్రజాపాలన సాగిస్తున్నాడని ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా రైతు రుణమాఫీ,చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని కెసిఆర్ పేద ప్రజలు గోస వెళ్లబుచ్చాడని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డ్ కుటుంబ సభ్యులను జతపరచడమే కాకుండా కొత్త రేషన్ ప్రాబ్లం ప్రభుత్వం సిద్ధం చేస్తుందని ఆయన తెలిపారు. నాడు ఎంతో ఆర్భాటం పలికి డబుల్ బెడ్ రూమ్ లు ప్రతి ఇల్లు లేని ప్రతి పేదవారికి అందిస్తానని చెప్పిన వారికి అందని ద్రాక్షలా మిగిల్చింది కేసీఆర్ అని ఆయన అన్నారు. కానీ నేడుకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి దశ ఎంపిక చేయడంతో పాటు వారికి ఇల్లు పూర్తి చేసే విధంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని ఆయన తెలిపారు. కాగా ప్రజా సంక్షేమం తో పాటు అభివృద్ధి కి పెద్ద పీట వేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన తెలిపారు. అందులో భాగంగా హెచ్ఎండి నిధులతో భువనగిరికి మహర్దశ పట్టనుందని ఆయన అన్నారు. కాగా భువనగిరి వ్యాప్తంగా అభివృద్ధి నిధుల కోసం 57 కోట్లు మంజూరు కాక కేవలం పోచంపల్లి మాత్రం 17 కోట్లు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ నిధులతో ప్రతి గ్రామాల్లో పూర్తిస్థాయి సిసి రోడ్ అండర్ డ్రైనేజీ కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. కెసిఆర్ హయంలో సాగునీటి కాలువలు పూర్తి చేయకుండా రైతాంగాన్ని ఇబ్బంది చేసిన బిఆర్ఎస్ అని ఆయన విమర్శించారు కాగా నేడు పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, పునాది గాని కాలువల కోసం 500 కోట్లు కేటాయించడంతోపాటు పనుల పూర్తి చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని ఆయన తెలిపారు. పోచంపల్లి మండలంలోని ఇబ్బందిగా మారిన రుద్రవెల్లి జూలూరు బ్రిడ్జి పదేళ్లు మాజీ ఎమ్మెల్యేగా చేసిన దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని కానీ నేడు దాన్ని త్వరలోనే



పూర్తి చేసే దిశగా ముందుంటానని ఆయన తెలిపారు .దీంతోపాటు ఇంద్రియాల జంపల్లి బ్రిడ్జి తో పాటు శివ రెడ్డి గూడెం సూర్య పెల్లి పనులను ప్రారంభించే దిశగా ముందుకు వెళ్తామని ఆయన అన్నారు ఇందిరాల, జంపల్లి ,శివరెడ్డిగూడెం ,సూరపల్లి వంతెన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ తరహా భూటక మాటలు కాకుండా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలంతా మరోసారి ఉండాలని ఆ సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పంచాయతీరాజ్ డి .ఈ దాసయ్య, ఈ దామోదర్, హెచ్ఎండిఎస్సి రాజ్ కుమార్, ఏఈ వెంకన్న, చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత లవ కుమార్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి,



సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మరీ నరసింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన జిల్లా కన్వీనర్ గునిగంటి రమేష్ గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురివి వెంకటేష్ గౌడ్, మద్ది అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, అని రెడ్డి జగన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, బోదాసు చిన్న ఈదయ, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు రావుల అనిల్ ,ఉప్పునూతల వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు భోగభానుమతి విష్ణు,మోట రజిత రాజు, దా రెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు సూరపల్లి రమేష్, బండారు ప్రకాష్ రెడ్డి, కుక్క కుమార్, రామకృష్ణారెడ్డి, చేలకల సంతోష్, పానుగంటి లింగస్వామి,యువజన నాయకులు గ్యార సందీప్, చెరుకు నరేష్, కుక్క బాలస్వామి, కుక్క అరుణ్, పాల్గొన్నారు.



### రైతన్నల సంబురాలు

# రైతు నేస్తాలకు పాలాభిషేకం

◆ ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు


**సిరిసిల్ల జూన్ 20 నవభూమి బ్యూరో** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ నాయకులకు పాలాభిషేకం... తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు,పెద్దలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని తెలియజేస్తూ రైతుల రుణమాఫీ వారి ఖాతాలలో జమ కావడంతో రాష్ట్ర రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని దీనికి అనుగుణంగా డబ్బులు రాని ప్రజలకు ఇకముందు కూడా విడుతల వారీగా పడతాయని. రైతులకు భరోసా ఇచ్చారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అలాగే మండల జిల్లెల్ల క్రాసింగ్ చౌరస్తాలో అంబేద్కర్ ముందర. ప్రముఖ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆది శ్రీనివాస్ కి సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ మండల పక్షాన ఆధ్వర్యంలో మంత్రులకు పాలాభిషేకం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి నిరుపేద ఇంటికి రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ కలలు కన్న ఫలాలు అందాలని వాళ్ళ కోరిక మేరకురాష్ట్ర ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటూ ఇకముందు కూడా



ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుస్తారని తెలియజేస్తూ గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన వాటిని అధిగమిస్తూ రాష్ట్రాన్ని ముందంజలో ఉంచుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన మంత్రివర్గ సహచరులు ఆయనకు వెన్నంటే ఉండి ఎంతో సహాయ సహకార అందిస్తున్నారని అలాంటి అభివృద్ధి పనులు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజా తరపున ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల.నరసింహ గౌడ్. డైరెక్టర్ ఆరెపల్లి బాలు. మునిగల రాజు. ఎగుర్ల ప్రశాంత్. నర్సింలు. లింగంపల్లి భూపతి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు. మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ కె పాఠశాలలోని విద్యార్థులకు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ రాజశేఖర్ రోడ్డు దాటుతున్నపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనాలలో ప్రయాణం చేస్తున్నపుడు పాటించవలిసిన నియమాలను విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ లోని పోలీసులు నిర్వర్తించే డ్యూటీలు వారికి అర్థం అయ్యేలా వారితో ఒక ట్రాఫిక్ డ్రిల్ నిర్వహించారు.వాహనాలు నడిపేవారికి హెల్మెట్ ఆవశ్యకత ట్రాఫిక్ సిగ్నల్స్ ను అనుసరించే విధానం అందరికీ తెలిపేలా, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయాన్ని ట్రాఫిక్ నియమాలు తెలియపరిచాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ రెండవ ఎస్ఐ లలిత,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ శ్రీధర్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



### సిరిసిల్ల స్మశాన వాటికలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 101రూపాయికే అంత్యక్రియలు ఏర్పాటు చేస్తే

# కాంగ్రెస్ ప్రభుత్వం 6500చేసింది

◆ ఇదేనా ప్రజా పాలన

**సిరిసిల్ల జూన్ 20 నవభూమి బ్యూరో** ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల పట్టణంలో మౌలిక వసతులపై నిర్లక్ష్యం వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చాలా సేవ చేస్తుందని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులారా ఒకసారి మీరందరూ కూడా ఆత్మ విమర్శ చేసుకునే అవసరం ఎంతైనా ఉందన్నారు.పవర్ బోర్లు రిపేర్ అయితే కూడా పట్టించుకునే నాథుడు లేడు అలాగే వీధిలో ఒక స్ట్రీట్ లైట్ రాకపోతే మూడు నాలుగు నెలలు అవుతుంది మళ్ళీ స్ట్రీట్ లైట్ వెలగడానికి,శానిటేషన్ గురించి మాజీ ప్రజా ప్రతినిధులుమున్సిపల్ కమిషనర్ గారికి ఫోన్ చేసిన పట్టించు కోవడం లేదు, ఎందుకంటే కలెక్టర్ నుండి ఆడర్ వస్తే చేస్తాము అంటున్నారు. చిన్న చిన్న పనులకు కూడా కలెక్టర్ ఆర్డర్ రావాల్సిన అవసరం ఉందా అని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించిన మాజీ కౌన్సిలర్ దారుణ సందీప్.అలాగే స్మశాన వాటికలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 101 రూపాయికే తీర్మానం చేసి పేద ప్రజలకు ఇబ్బంది కలగవద్దని తీర్మానం చేసింది.నూట ఒక్కరుపాయికే అంత్యక్రియలు ఏర్పాటు చేస్తే అది కూడా నిర్లక్ష్యం చేసి ఇవాళ 6,500 తీసుకుంటున్నారు ఇది ఎంతవరకు కరెక్ట్ అనిదార్ల సందీప్ అన్నారు. ప్రతీది నిర్లక్ష్యం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లడం మానుకొవలన్నారు.సిరిసిల్ల నేత కార్మికుల మీద కక్ష కట్టడం ఎంత వరకు సమాజసం అన్నారు.ఈరోజు వరకు సిరిసిల్ల పట్టణం లో వాడ వాడ కు బోర్లు వేసిన ఘనత టి ఆర్ ఎస్ ది.మంది పెళ్లి మేమే చేసినం అనే తీరు ఇవాళ దాపారించిందాన్నారు.ఏ ఒక్క పని చేసిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.రగుడు చంద్రంపేట బైపాస్ రోడ్డు పై చాలా వరకు సెంట్రల్ లైట్ వెలుగుతలేవు.కలెక్టర్ ఆఫీస్ ముందట చాలా మందికి ఆక్సిడెంట్ లు అయి చనిపోతున్నారు.కనీసం సెంట్రల్ లైట్ ఏర్పాటు చేయలేని దుస్థితి ఉందా అని అన్నారు.ఈ 18నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన లో ఏ ఒక్క వార్డులో అయినా కనీసంఒక్క మొరం తెచ్చి రోడ్డు బాగు వసిన దాఖాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.కొబ్బరికాయలు కొట్టుకుంటూ హంగు అర్భాటలు చేస్తున్నారు.కలెక్టర్ గారి తో మాట్లాడి అభివృద్ధికి పోటీ పడాలని తెలిపారు.కానీ కొబ్బరికాయ లు కొట్టడం షోపు టాపులు చేయడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి. ఆకునూరి శంకరయ్య. మ్యాన రవి. వెంగళ శ్రీనివాస్. గడ్డం భాస్కర్. పోచవేని ఎల్లయ్య. మామిడాల కృష్ణ. గుండ్లపల్లి పూర్ణ. పోరండ్ల రమేష్. సబ్బని హరీష్. కంచర్ల రవి గౌడ్. బూర బాబి. కత్తెర వరుణ్. అంజద్. షాబాద్. మన్సూర్. ముగ్ధం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

◆ సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌కు వినతి పత్రం అందజేత

**కాటారం,జూన్ 20 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని శుక్రవారం రోజున డివైఎఫ్ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కు వినతి పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరు శ్రీకాంత్ మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, కాటారం శివారు లోని ఊర చెరువును ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో సర్వే నెంబర్ 71 లో మినీ స్టేడియం ను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలో మినీ స్టేడియం కోసమని వచ్చిన 30 లక్షల రూపాయలని ఖర్చు చేసి యువకులను క్రీడలకు ప్రోత్సహించే విధంగా గంజాయి డ్రగ్స్ మహమ్మారి నుండి దూరం చేసేందుకు క్రీడల్ని బలపరిచేందుకు యువకులకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. మంజూరు అయిన 30 లక్షల రూపాయలు నిరాధారంగా నిలిచి పోతున్నాయని గత ప్రభుత్వం కాటారం శివారు లోని 49 సర్వే నెంబరు తిమ్మనకుంటలో ఏర్పాటు చేస్తానని ఆర్భాటాలు సృష్టించి ఇప్పటివరకు మినీ స్టేడియం ని కలగా మిగిల్చారని ఇప్పుడైనా త్వరగా ఆ స్థలం కబ్జాకు గురి కాకముందే కాటారం మండల కేంద్రంలో యువకులకు ఉపయోగపడే విధంగా క్రీడాభివృద్ధి జరిగే విధంగా ఆ స్థలంలో మినీ స్టేడియం ను ఏర్పాటు చేయాలని విన్న వించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్,రైతు సంఘం నాయకులు గుమ్మడి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయులు మునీర్ విగ్రహం ఏర్పాటు చేయాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి** సీనియర్ పాత్రికేయులు మునీర్ విగ్రహాన్ని కోల్ బెల్ట్ ఏరియాలో ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు శుక్రవారం రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అనిల్ భగత్ ఉపాధ్యక్షుడు అక్బర్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి గని కార్మికులకు అందించే అవార్డులు మునీర్ పేరిట అందించాలని కోరారు. అలాగే కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యల పై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ అధ్వర్యంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పొట్నూరి వంశీకృష్ణ, వాసిం, మాజీ కౌన్సిలర్ సుధాకర్, శ్రీనాథ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# పేదలకు వరం - సీఎం రిలీఫ్ ఫండ్

## సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 2,50,000/- రూపాయలు

### మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,జూన్ 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన దండు శంకర్ గత కొద్ది రోజులుగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక సహాయం కొరకు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను కోరగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేయించారు. శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మంజూరు అయిన రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి నీ మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బాధితునికి అందజేశారు. రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు


## జిల్లా మహిళా శిశు సంక్షేమం దివ్యాంగులు వయవృద్ధుల సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్20** తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు వయో వృద్ధులు శాఖ, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వారా జిల్లాలోని వికలాంగులకు సహాయ ఉపకరణాలు మంజూరు చేసేందుకు గాను 2024-25 ఆర్థిక సంవత్సరమునకు దరఖాస్తు గడువును ఈనెల 27 వరకు పొడిగింపు చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ తెలిపారు. అర్హత కలిగిన దివ్యంగులు హెచ్ టి టి పి ఎస్‌బీ//టీ జి ఓ బి ఏంఏంఎస్. సిజిజి.గౌట్. ఇన్ ఆన్లైన్ ద్వారా ఈనెల 27వరకు దరఖాస్తుసమర్పించవచ్చు అని తెలియజేశారు. ఇతరవివరములకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జనగామలోని కార్యాలయ పనివేళ్లలో సంప్రదించాలని దివ్యాంగుల టోల్ ఫ్రీ నెంబర్ 155326 కు సంప్రదించాలన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన ఆదివాసి గిరిజనులు

**మహాముత్తారం జూన్20 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలోని ప్రజలు, రైతులు వారి భూమి సమస్యలను తెలియపరుస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. నిమ్మగూడెం గ్రామ శివారు లోని సర్వేనెంబర్ 113, 114, 117, వగైరా బిట్లు బాసర పహాని ద్వారా 1954- 55వ సంవత్సరంలో అటవీ శాఖ భూమిని మా పూర్వీకులు ఆదివాసీలు గుర్తించి అట్టి భూమిలో ఉన్న చెట్లను వగైరా వాటిని చదును చేసి, సాగు చేసినారు. ఆ సమయంలో అటవీశాఖ అధికారులు భారత అటవీ హక్కు చట్టం 1927 ప్రకారం మా పూర్వీకులను అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరు పరిచారు. మా వాళ్ళు సాధించుకున్న భూమిని మేము, నాటి నుండి నేటి వరకు మోకాపై ఉన్నామని వినతి పత్రంలో తెలియజేశారు. కానీ అనర్హుల పేర్లను స్థానిక రెవెన్యూ శాఖ వారు షెడ్యూల్డ్ ప్రాంతం వారు అని తెలిసి కూడా వీరి పేర్లను రికార్డులో నమోదు చేసినందున వాటిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు వినతి పత్రం అందించారు. వారు సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కు విషయం తెలియపరుస్తానని ఈ సందర్భంగా వారు రైతులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగూడెం ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా

# స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**సిరిసిల్ల జూన్ 20 నవభూమి బ్యూరో** మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి శుక్రవారం సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే కేసులు తప్పవు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్.,ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈరోజు సాయంత్రం నుండి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆయొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి



సహకరించాలని కోరారు. తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది. పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి. ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

◆ సిరిసిల్లలో ఆర్చరీ అకాడమీ ప్రారంభించిన ప్రభుత్వ విప్, శాప్ ఛైర్మెన్
◆ గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడానికే సీఎం కప్
◆ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల జూన్ 20 నవభూమి బ్యూరో** ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో ఆర్చరీ అకాడమీ ప్రారంభించారు..వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం పనులు,సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ ఘాట్ వద్ద, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు..వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు...మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు..రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియంలో నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడ%శీ% జరిగిందన్నారు..తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్చరీ అకాడమీనీ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.. ప్రజా ప్రభుత్వంలో కోరుట్ల,వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో 5 ఎకరాలు స్టేడియం నిర్మాణం కోసంమంజూరి చేయడం జరిగిందన్నారు..ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు.. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు...క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు..గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు శివ సేన రెడ్డి మాట్లాడుతూలి ప్రభుత్వ విప్ కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి అన్నారు..గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు.. వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్టు తెలిపారు... రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు.

## మత్తు పదార్థాలు సమాజాన్ని

# భ్రష్టు పట్టించకుండా చర్యలు తీసుకోవాలి

**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 20** మత్తుపదార్థాలు సమాజాన్ని భ్రష్టు పట్టించ కుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి%శీ%కేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నార్కోటిక్స్ (మత్తు) పదార్థాల నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను సంబంధిత కమిటీ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమాజాన్ని భ్రష్టు పట్టించే మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘా పెంచాలని, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో రైల్వే, బస్ స్టేషన్లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. వైద్య పరంగా మత్తు వినియోగించడంలో తప్పని సరిగా ప్రిస్క్రిప్షన్, ఉండాలని వైద్యుల అనుమతి లేనిదే విక్రయాలను చేపట్టరాదని డ్రగ్స్ పర్యవేక్షక అధికారులనుఆదేశించారు. పాఠశాలలో కళాశాలల్లో మాదకద్రవ్యాలపై కార్యకలాపాలతో యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లు, కరపత్రాలతో విస్తృతప్రచారం చేపట్టాలన్నారు. నాషాముక్త్ భారత్ 2020 ఆగస్టు 15న ప్రారంభించబడి నందున, దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తూ నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్య కలాపాలను ఉన్నత విద్యాసంస్థలు, విశ్వ విద్యాలయ ప్రాంగణాలు పాఠశాలలపై దృష్టి సారించిందని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగ మార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ 'మిషన్ పరివర్తన' కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎన్ఎంబిఎ కింద అవగాహన కార్య కలాపాలను నిర్వహించడానికి కమ్యూనిటీ విద్యావేత్తలను నియమించిందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగంతో సంబంధం ఉన్న ప్రమాదాలు, వ్యక్తులు, సమాజాలపై వాటి హానికరమైన ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికిసామాజికన్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ జూన్, 2025 మాసానికి సూచనాత్మక కార్యకలాపాల జాబితాను ప్రతిపాదించి నిర్వహించిన కార్యకలాపాలను ప్రతిరోజు సమీక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నదన్నారు. నాషాముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లా స్థాయిలో వారం రోజుల కార్యకలాపాల కోసం శాఖ సమగ్ర ప్రణాళికను రూపొందించిందని తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఐజిఏఎన్బి )ప్రహరీ క్లబ్‌లు, సంబంధిత జిల్లాల్లోని కమ్యూనిటీ విద్యా వేత్తలతో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. వ్యసనంతో సంబంధం ఉన్న తీవ్రమైన ప్రమాదాల గురించి అవగాహనతో పాటు విద్యను ప్రోత్సహించే వివిధ ప్రభావ వంతమైన



కార్యకలాపాలలో కమ్యూనిటీని చురుకుగా పాల్గొనే విధంగా లక్ష్యంగా పెట్టుకోవలన్నారు. ఈకార్యకలాపాల్లో పాల్గొనేవారికి పదార్థదుర్వినియోగం యొక్క ప్రమాదాలగురించి అవగాహనకల్పించడమే కాకుండా ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య రహిత వాతావరణాన్ని సృష్టించే దిశగా సమిష్టి చర్యను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యం, విద్య, మహిళలు , శిశు సంక్షేమం, పోలీసు శాఖ ఈ రంగంలో పనిచేస్తున్న సంస్థల వంటి శాఖల ప్రతినిధులతో జిల్లా స్థాయి నాషా ముక్త్ అభియాన్ కమిటీలు జిల్లాల్లో అభియాన్‌ను నడిపించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాధాన్యతా క్రమంలో కార్యకలాపాలను చేపట్టడానికి జిల్లా స్థాయి నాషా ముక్త్ అభియాన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూన్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు చేపట్టే కార్యకలాపాలను వివరిస్తూ జిల్లా స్థాయిలో కమిటీ సమావేశము 21న అంతర్జాతీయ యోగా సందర్భంగా క్రీడలు నిర్వహణ 22 న మాదకద్ర వేల ప్రభావిత ప్రాంతాల్లో అవగాహన కొరకు వర్క్ షాప్ లు సెమినార్లు స్కూల్స్ లోనూ కాలేజీల్లోనూ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే 23వ తేదీ మొక్కలు నాటడం కార్యక్రమంలో విద్యార్థులను పాల్గొనేలా చేయడం 24న సోషల్ మీడియా క్యాంపెయిన్ ఉంటుందని టీవీలలో లోకల్ చానల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టడం జరుగుతుందని 25 న స్కూల్ సెండ్ కాలేజీలలో కాంపిటీషన్, స్ట్రీట్ ప్లే వంటివి చేపట్టనున్నామన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు స్లొగన్స్ పై కాంపిటీషన్ నిర్వహిస్తామని అన్నారు 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం చేపట్టి స్లొగన్స్ ర్యాలీలు నిర్వహించడం సంతకాలు సేకరణ ముఖ్య అతిధులచే ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జనగామఆర్డీవో గోపిరామ్ జిల్లామహిళా శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్ జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఇంటర్ విద్య అధికారి జితేందర్ రెడ్డి, ఏసిపి భీమ్ శర్మ, వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు, ఎక్సైజ్ అధికారిని అనిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాకు రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 20** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజక వర్గాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేయటంలో సంకల్పించిందని జిల్లాలోని జనగామ, స్టేషన్ఘన్పూర్ రెండు నియోజక వర్గ%శీ%లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవార%శీ% తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని. అందులోభాగంగానే అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నదన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ.ఎంఎల్ఐటీఐలో ఎన్సీవీటీ అనుమతించిన ఇండస్ట్రీ 4.0 ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో ఈఅడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల స్థాపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థలు)ను ఎటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)లుగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ఈకేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత, యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం హాస్పిటల్ పరిశీలన



**మహాముత్తారం జూన్20 నవభూమి:** మహాముత్తారం మండలం కొర్లకుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల బృదం డాక్టర్ సునిత పలివల్ , డాక్టర్ గంగతరన్ పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ రికార్డులను క్షున్నంగా పరిశీలించి రోగులకు అందించే వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొగ్రమింగ్ అధికారులు డా.శ్రీదేవి, డా .ఉమాదేవి , డాక్టర్ సందీప్, డిపిఓ చిరంజీవి ,ఇంచార్జి జిల్లా క్వాలిటీ మేనేజర్ శరత్ , డిడిఎం మధుబాబు , ఎమ్మెల్ హెచ్ పీ డాక్టర్లు రాజకుమారి, జ్యోతి , మమత, డాటా ఎంట్రీ ఆపరేటర్ సుమన్ , ఫార్మసిస్ట్ భాగ్య లక్ష్మి , ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్‌పై అవగాహన సదస్సు

## జిల్లా న్యాయ సేవ సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 20** జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ నల్స డిఏడబ్ల్యూఎన్ డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్ 2025పై గవర్నమెంట్ స్కూల్ రైల్వే స్టేషన్ రోడ్డు జనగామలో విద్యార్థులకు శుక్రవారం అవగాహనసదస్సు నిర్వహించడంజరిగిది ఈకార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మారక ద్రవ్యాలు ఎలా తయారవుతాయవి, మనుషులపై ఎలా ప్రభావం చూపుతాయని వాటికి యువత ఎలా బానిసలు అవుతారో మరకద్రవ్యాలు అమ్మేవారు చిన్నపిల్లలను ఎలా టార్గెట్ చేస్తున్నారో .వారిని ఏ విధంగా బానిసలను చేస్తున్నారనే విషయాలపై విపులంగా విద్యార్థులకు వివరించడం జరిగినదన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్ధనీ,.ఏలాంటి తినే వస్తువులను తీసుకోరాదని,ఎవరిని నమ్మవద్దని అన్నారు. మారకద్రవ్యాలు చాక్లెట్స్ రూపంలో స్టిక్కర్స్ రూపంలో ఏరూపంలోనైనా ఉండవచ్చని ఇట్టి విషయంపై జాగ్రత్తగా ఉండండన్నారు .సెల్ఫోన్లను యూజ్ చేయవద్దని. ఇంటర్నెట్ వాడక%శీ% ఈవయసులో వాడరాదన్నారు . అపరిచితుల బండ్లపై లిఫ్ట్ ఇస్తాన%శీ%టే వెళ్ళ వద్దని బాలికలు చాలాజాగ్రత్తగా ఉండాలని అన్నారు చెప్పినమాటలు విని వారితో వెళ్ళ వద్దని,కిడ్నాప్ అయ్యేప్రమాదంఉందన్నారు. ఇక్కడ చెప్పిన విషయాలు ప్రతి ఒక్కటి ఫ్రెండ్స్ కు బయటఅందరికీ కూడా తెలియ జేయండని అలా తెలియజేయడం వల్లనే మారకద్రవ్యాల వినియోగము తగ్గుతుందని అన్నారు. డ్రగ్స్ కొనేవాళ్లు లేకపోతే అమ్మే వాళ్ళుఉండరని అప్పుడే డ్రగ్స్ వాడకం లేని దేశమవుతుందన్నారు. ఈకార్యక్రమలో జిల్లా స్కూల్ హెడ్ మాస్టర్ వి కృష్ణమూర్తి టీచర్లు ఎండి అప్సర్,ఎన్ కనకయ్య, పిఎల్వి శేఖర్ లు పాల్గొన్నారు,



# విజయవంతంగా ముగిసిన భూ భారతి రెవిన్యూ సదస్సులు




**కాటారం,జూన్ 20 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ చట్టం 2025 ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులు శుక్రవారంతో విజయ వంతంగా ముగిసినట్లు కాటారం తహశీల్దార్ నాగరాజు తెలియచేశారు.చివర రోజు శుక్రవారం రోజున రెవెన్యూ సదస్సులలో సుందరాజుపేట గ్రామంలో 489,విలాసాగర్ గ్రామంలో 472, మొత్తం శుక్రవారం రోజున 961 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కాటారం తహశీల్దార్ నాగరాజు తెలియచేశారు.శుక్రవారం రోజున కాటారం మండలం లోని సుందరాజుపేట, విలాసాగర్ గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది తో కలిసి భూ సమస్యల పై రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసారు.తేదీ.3/06/2025 నుండి తేది. 20/06/2025 వరకు కాటారం మండలం లోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సు లలో భూ సమస్యల పై 5610 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలియజేసారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం రెవిన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిసాయని కాటారం తహశీల్దార్ నాగరాజు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ రాంమోహన్,రెవిన్యూ ఇన్ స్పెక్టర్ వెంకన్న,భూ భారతి మండల కో ఆర్డినేటర్ కొట్టే శ్రీహరి,రెవిన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ నర్సరీని సందర్శించిన అటవీ శాఖ అధికారి



**కాటారం,జూన్ 20 నవభూమి ప్రతినిధి:** మహదేవపూర్ డివిజన్ అటవీ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టినా సందీప్ రెడ్డి శుక్రవారం రోజు కాటారం సెంట్రల్ నర్సరీనీ సందర్శించినారు. మొక్కల ఎదుగుదల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం గుమ్మలపల్లి గ్రామ అటవి ప్రాంతం నందు కలియ తిరుగుతూ జిల్లా అటవి ప్రాంతంలో పులి సంచరిస్తున్నందునా తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి అటవీ శాఖ సిబ్బందికి,గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ అటవీ శాఖ అధికారి సందీప్ తో పాటుగా కాటారం రేంజ్ అధికారి స్వాతి,కాటారం డిప్యూటీ రేంజ్ అధికారి సురేందర్,బీట్ అధికారులు రాజేందర్,రాజ్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న ఆలోత్ రూబీన్ నాయక్



**మహాముత్తారం జూన్ 20 నవభూమి:** మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దొబ్బలపాడు గ్రామానికి చెందిన ఆలోత్ రూబీన్ నాయక్ దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ట్రేడ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. తను చిన్నప్పటినుండి కాంగ్రెస్ పార్టి కోసం మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో పనిచేశానన్నారు. ప్రజలకి సేవ చేయాలి అనే సంకల్పంతో మండల అధ్యక్ష పదవికి దరఖాస్తు చేశానని తెలిపారు. గత పదిహేను ఏండ్లు గా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్నాని..పెద్దలు ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు తనని గుర్తించి తనకు బ్లాక్ కాంగ్రెస్ లేదా మండల అధ్యక్ష పదవి ఇస్తే మరింత అంకిత భావనతో పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ యువ నాయకులు రాజు, రవీందర్, రాంచంధర్, తదితరులు పాల్గొన్నారు.


## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన



**మహాముత్తారం జూన్20 నవభూమి:** కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ తెలిపారు. శుక్ర వారం మహాముత్తారం గ్రామంలోని రైతులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి సురక్షబీమా యోజన, జీవనజ్యోతి బీమా, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాల పట్ల అవగాహన కలిగి అవసరమైన వాటికీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. సైబర్ మోసాలు పెరిగిపోయాయని, ఆర్థిక మోసాలకు గురికావద్దని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు అకౌంట్, ఓటీపీ గురించి అడిగితే వివరాలు చెప్పొద్దన్నారు. మోసానికి గురైతే 1930 నెంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకులు అందిస్తున్న సేవలు, పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఓ రోహన్, కౌన్సిలర్ మారగోని రాజేష్, సిబ్బంది రమాకాంత్ మరియు ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## దినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహాముత్తారం జూన్20 నవభూమి:** ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం గ్రామపంచాయతీ కోనంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడప సమ్మయ్య భార్య మడప సారక్క ఇటీవల పాముకాటుకు గురై మృతిచెందగా వారి దినకర్మలో మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల శారద దుర్గయ్య, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మహాముత్తారం మాజి ఉపసర్పంచ్ మధుకర్ గౌడ్, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మహాముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు మాదం ప్రసాద్,సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, చిట్యూరి అశోక్, జాడిబాబు, బౌతుబాపు, గండి కామారం మాజీ సర్పంచ్ సత్యం,మాజీ వార్డ్ మెంబర్లు, తిరుపతి, పోశయ్య, ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు, రజాకర్, పంగ దేవేందర్, పుట్టల దేవేందర్, పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్

◆ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**మోమిన్ పేట్ జూన్ 20 (నవభూమి ప్రతినిధి)** సంక్షేమ పథకాలను మీ గడప దగ్గర తీసుకువచ్చే బాధ్యత నాదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.శుక్రవారం మోమిన్ పేట్ మండలానికిసంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇందులో భాగంగా మండలానికి చెందిన 312 మంది కీఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమారు మాట్లాడుతూపేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంది దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు.అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపా ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి సదానందం, ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి,,సురేందర్, ఆయా గ్రామాల సెక్రెటరీ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు విజయవంతం చేశారు

# నిరుపేదల కొరకై సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

◆ జూలై 05-13 ఆదివారం వరకు కంటి శిబిరం

◆ ఉచిత కంటి వైద్య శిభిరం పోస్టర్ ఆవిష్కరణ







**కల్వకుర్తి,జూన్ 20,నవభూమి న్యూస్:-**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిసహకారంతో ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ చెన్నై వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరం పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమాలు మార్చాలా,యంగంపల్లి,జిల్లెళ్ళ,కుర్మిద్ద, పంజుగుల, ముకురాల, లింగాసానిపల్లి,గుండూరు,జీడిపల్లి గ్రామాలలో నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు.పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ మరియు పరిసరప్రాంత నిరుపేదల ప్రజలను దృష్తితో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిగత సంవత్సరం కాలంగా వెల్దండ,ఆమనగల్ నిర్వహించిన రెండు క్యాంపులకు దాదాపు "10 వేల మందికి పైగా" హాజరవ్వగా,8వేల మందికి కంటి పరీక్షల్లో,"6 వేల మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ" చేసారు,"290 మందికి పైగా కంటి శుక్లాల పేషెంట్లకు కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి" చేసి నిరుపేదల కంటి వెలుగులా నిలుస్తూమూడవ క్యాంప్ కల్వకుర్తి నిర్వహిస్తున్నారని,ఈ సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ప్రతి ఒక్కరికి తెలియపరిచి,అందరు వినియోగించుకోనే ఉద్దేశంతోనే ప్రతి గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమాలలోస్థానిక నాయకులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు,మాజీ సర్పంచ్ వెంకయ్య,మార్చాలా మాజీ వార్డు మెంబర్ భారతి సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డీ,ఎముక రవి,మాలిక్,మహేందర్,రమేష్, వినోద్ రెడ్డి,తిరుపతి రెడ్డి,రేణువాసు రెడ్డి,నాగరాజులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా,గణేష్,శ్రీపతి,శేఖర్,శ్రీను,జాన్సీరాణి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**మిర్యాలగూడ నవభూమి జూన్ 20:-** దామరచర్ల గురుకుల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం దామరచర్లలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళ సాధికారత శిక్షణ, అవగాహన సదస్సు నిర్వహించారు.. దీనిలో భాగంగా కిశోర బాలికలకు చైల్డ్ అబ్యూజ్, బాలల చట్టాలు బాల్య వివాహాలు డ్రగ్స్, న్యూట్రిషన్, వ్యక్తిగత పరిశుభ్రతపై చైతన్య పరిచారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మాధవి,ప్రిన్సిపాల్ కవిత, ఏఎన్ఎం కోటేశ్వరి స్కూల్ టీచర్ సుజిత మరియు స్టాఫ్ శోభా, కవిత, సుజాత, పద్మ పాల్గొన్నారు

## కుక్కడం కెజిబివిలో కిశోర బాలికలకు అవగాహన



**మిర్యాలగూడ నవభూమి జూన్ 20:-** దామచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట పరిధి వేములపల్లి మండలం కుక్కడంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పరిమి రజిని, బయాలజీ టీచర్ చంద్ర? హెల్త్ సూపర్వైజర్ శాంతా మాట్లాడుతూ పిల్లలకు బాల్య వివాహాల గురించి, హెల్ప్ లైన్ల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల చదువులు, అక్రమ రవాణా, అనాథ పిల్లల, బాలకార్మికుల, లైంగిక వేధింపుల ,బాలల హక్కుల గురించి, పౌష్టికాహారం గురించి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఓ వసంతకుమారి, సూపర్వైజర్స్ నాగమణి, లక్ష్మి, సిహెచ్ సునీత, బయాలజీ టీచర్ పి జ్యోతి, ఎం శ్వేత, జి కల్పన, జే కల్పన, ఎస్డి వసీం, పరమేశ్వరి, జమున్నీసా బేగం, ఎన్ జ్యోతి, భవాని, ఎస్ జ్యోతి, అంగన్వాడి టీచర్ రజిత, ఏఎన్ఎం ఝాన్సీ, ఆశా వర్కర్స్ కవిత, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి

దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రకళ



**మిర్యాలగూడ నవభూమి జూన్ 20:-** కిశోర బాలికలు అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలనీ న్నారు దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్.చంద్రకళ అన్నారు. ప్రాజెక్టు పరిధిలోనీ అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవిలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమంలో బాగంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , బాల్యవివాహాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వివరించారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ సిహెచ్ నాగరాణి , ఐసిపిఎస్ రమణి, కెజిబివి ఎస్ఓ నాగలక్ష్మి, ఎమ్ఎల్హెచ్పి బేబీ, హైస్కూల్ టీచర్ రేణుక, ఏఎన్ఎం ముత్యాలమ్మ, కెజిబివి సిబ్బంది, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు శరణార్థులను ఆదుకోవాలి



**రామకృష్ణాపూర్ -నవభూమి** శరణార్థులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు,న్యాయవాది రాజలింగు మోతే అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల ఎస్ ఆర్ ఏ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.యుద్ధాలు, హింస, ఇతర కారణాల వల్ల తమ దేశాలను వదిలి వలస వచ్చిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి, వైద్య సహాయం, విద్యను అందించి వారికి ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని అన్నారు.శరణార్థుల చట్టపరమైన న్యాయపరమైన హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.వారు సమాజంలో కలిసిపోయేలాసమాన అవకాశాలు పొందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఏ రాష్ట్ర నాయకులు సైకాలజిస్ట్ డాక్టర్ అంబాల సమ్మయ్య,జిల్లా నాయకులు కాంపెల్లి హరి చరణ్, సాయి పాల్గొన్నారు.

## రైతు భరోసా పడిన అకౌంట్లను హెూల్డ్‌లో పెట్టొద్దు

కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుకాయితీ విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి,జూన్ 20,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి మండల కేంద్రం లోనీ బ్యాంక్ మేనేజర్‌కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హెూల్డ్ లో పెట్టిన రైతుల అకౌంట్లను హెూల్డ్ లో నుంచి తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా బ్యాంక్ మేనేజర్ తో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యవసాయ సేద్యానికి ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దన్న ఉద్దేశం తో పంటల పెట్టుబడిగా రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12000 రూపాయలు సంవత్సరానికి గాను నిర్ణయించిన వారి అకౌంట్లలో తమరి బ్యాంకుల ద్వారా నిధులు వేస్తే మీరు పాత బకాయిల పేరిట వారికిఇవ్వకుండా రైతుల అకౌంట్లను హెూల్డ్ లో పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో పెట్టుబడి డబ్బులు లేక వ్యవసాయం మానేసే పరిస్థితి కొందరికి ఉంటే మరి కొందరు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకోని ఇబ్బందులు పాలవుతున్నారని అన్నారు.ఇలా అయితే వ్యవసాయం రంగం అభివృద్ధి ఎలా చెందుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాబట్టి రైతులను అప్పుల పాలు చెయ్యొద్దనే ఉద్దేశం తో రైతులకు నేరుగా అకౌంట్ల ద్వారా నిధులు ఇస్తూ ఉంటే బ్యాంకు అధికారులు సహకరించక పోతే ఎలా అంటూ ఇప్పటైన పాత బకాయిల పేరిట అకౌంట్లను హెూల్డ్ లో పెట్ట కుండ,పెట్టిన వాటిని హెూల్డ్ నుంచి తీసి సకాలంలో రైతులకు ఇవ్వాలని కోరారు.ఈ కార్య కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజు, మార్చాల గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,జంగయ్య,పాండు,పవన్ తదితరులు ఉన్నారు.

## జిల్లెళ్ల గ్రామంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి,జూన్ 20,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ల గ్రామం నందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య,మాజీ ఎంపిటిసి శోభా శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గుమ్మకొండ రాజు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా యూత్ నాయకులు ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్,గ్రామ పెద్దలు పాండు రంగా రెడ్డి,యాదయ్య, ఇదమయ్య,అంజయ్య, మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు ఆర్థిక సాయం అందించిన బిజెపి నాయకులు చర్ల జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి జూన్ 20, నవభూమి న్యూస్:-**ఉరుకొండ మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. పారిశుధ్య కార్మికుల కు గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతు వారి సమస్యలు మండల పారిశుధ్య కార్మికుల యూనియన్ లీడర్ చంద్రయ్య రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి వివరించడం జరిగింది వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి న్యాయం జరిగే విధంగా అధికారులతో మాట్లాడుతానని మాట ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఒక్కొక్కరికి 25 కేజీ బియ్యం 4గురు పారిశుద్ధ కార్మికులకు ఎం జె ఆర్ యువసేన సభ్యుల ద్వారా సహాయంచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ బండి మల్లేష్ కొమ్ము శ్రీను రాచకొండ గోపి ఆంజనేయులు వెంకటయ్య హరీష్ ఆకుల కుమార్ లక్ష్మణ్ కుమార్ గౌడ్ ఆంజనేయులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**కల్వకుర్తి,జూన్ 20,నవభూమిన్యూస్:-**ఆమనగల్ మండల కేంద్రంలో1వ వార్డు, 2వార్డు, 3వ వార్డు, 4వ వార్డు 5వ వార్డు 6వ వార్డు 7వ వార్డు 8 వార్డులల్లోఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా మెడికల్ కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో అమంగల్ మున్సిపాలిటీలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పత్యా నాయక్,నాగిళ్ళ జగన్,వరికుప్పల గణేష్,బయ్యా దేవేందర్,రేపని శివ,శ్రీశైలం, పల్లె గిరి,వసుపుల రవి,కిశోర్ నాయక్ వరికుప్పల నిరంజన్, కాలే విక్రమ్,విమలమ్మ,లలితమ్మ, ఆశా వర్కర్లుపాల్గొన్నారు

